RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
శుక్రవారం, ఫిబ్రవరి 07 2025
quicktodaynews.com


# ఏఆర్ ఎస్ఐ నరసయ్య ఆత్మహత్య

## భద్రాద్రి జిల్లాలో ఎస్సై ల పరంపర ఆత్మహత్యలు, చర్చ నీయాంశంగా మారిన ఘటనలు





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 6, క్విక్ టు డే న్యూస్**

భద్రాది కొత్తగూడెం జిల్లాలో గత కొంతకాలంగా ఎస్సై క్యాడర్లో ఉన్న కొంతమంది ఎస్సైలు అనుకొని రీతిలో ఆత్మహత్యలు చేసుకోవడం జిల్లాలో ముఖ్యంగా పోలీసు యంత్రాంగంలో చర్చ నీ అంశంగా మారింది. పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ, ప్రజలకు అండగా ఉంటూ భార్య భర్తల కేసులు, వ్యక్తిగత సమస్యల మీద ఘర్షణ పడుతున్న కుటుంబాలను కౌన్సిలింగ్ ద్వారా విడిపోయిన కుటుంబాలను కలుపుతూ సంతోష జీవితాలను కల్పించి ఒకటి చేస్తున్న పోలీస్ డిపార్ట్మెంట్ ఉద్యోగస్తులు కొందరు సున్నిత విషయాలకు ఆత్మహత్యాలు చేసుకునే విపత్కర పరిస్థితులు ఎందుకు వస్తాయి అని పలువురికి అంతుచికడం లేదు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన కొందరు పోలీసులు మూడో వ్యక్తికి తెలియకుండా, కుటుంబాలను బజారునపడేసి ఇలా ఆత్మహత్య చేసుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు తీవ్ర విచారణ వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే, పినపాక నియోజకవర్గం ఏడూళ్ళబయ్యారంలో ఏఆర్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నర్సయ్య గురువారం ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా లో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. నరసయ్య భార్య సునీత ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తుంది. భార్యాభర్తల మధ్య నెలకొన్న గొడవల వల్లనే నర్సయ్య ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. భార్య సునీత పై చర్యలు తీసుకోవాలని మృతుని బంధువులు డిమాండ్ చేస్తున్నారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ప్రమాదాలను నిరోధించేందుకు నివారణ చర్యలు

## రంపచోడవరం ఎస్సై వెంకట్రావు



**రంపచోడవరం, ఫిబ్రవరి 6: క్విక్ టుడే న్యూస్**

ప్రమాదకర మలుపులు వద్ద ప్రమాదాలను నిరోధించేందుకు చర్యలు చేపట్టినట్లు రంపచోడవరం ఎస్సై వెంకట్రావు తెలిపారు. అత్యంత ప్రమాదకరం అనే ప్రదేశాలలో డేంజర్ అనే గుర్తులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సూచనలతో, రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో, రంపచోడవరం సీఐ రవికుమార్ రంపచోడవరం ఎస్ఐ వెంకట్రావు కలిసి నేషనల్ హైవే అయిన సీతపల్లి టర్నింగ్ ని యాక్సిడెంట్ స్పాట్ గా గుర్తించినట్లు తెలిపారు. ఇక్కడ ప్రమాదాలు నివారించాలనే ఉద్దేశ్యంతో కొన్ని చర్యలు చేపట్టినట్లు చెప్పారు. డ్రమ్ములకు వైట్ కలర్ వేసి ఇసుకతో నింపి, డ్రమ్స్ కు రేడియం స్టిక్కర్ల అతికించినట్లు తెలిపారు. వీటి పై డేంజర్ గుర్తులు వేసామని చెప్పారు. ఒక క్రమ పద్ధతిలో పెట్టడం జరిగిందని, దీనివలన వాహనాల వేగం తగ్గి ప్రమాదాలు అరికట్టే అవకాశం ఉందని తెలిపారు. వాహనదారుల శ్రేయస్సు కోసం, ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ఈ విధంగా చర్యలు చేపట్టినట్లు ఎస్సై చెప్పారు.









# ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**మేడిపల్లి, ఫిబ్రవరి 6 (క్విక్ టుడే న్యూస్):**

మేడిపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేముల కేశవనాదం గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరం విజయవంతంగా నిర్వహించారు. లయన్ చందన కు సంబంధించిన సిరి స్కూల్లో కంటి పరీక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. లయన్ డాక్టర్ అమర్నాథ్ కు చెందిన ఐ హాస్పిటల్ సౌజన్యంతో ఈ కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేముల కేశవనాదం గౌడ్ ఉచిత కంటి వైద్య పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు లయన్ చందన, లయన్ డాక్టర్ అమర్నాథ్‌లను క్లబ్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ శారద, దుర్గ, పల్లె బాలరాజు గౌడ్, అరుణ, శ్రీలత, నిర్మల, వెంకటేష్ గౌడ్, రంగన్న గౌడ్, సురేందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, దేవి, రాజేశ్వరి, నిర్మల కాలనీ వాసులు స్కూల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.




## క్రీడాకారులందరూ

# స్పోర్టింగ్ స్పిరిట్ తో ఆడాలి





### భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 6, క్విక్ టు డే న్యూస్**

జిల్లా పోలీస్ హెడ్ కోటర్స్ హేమచంద్రపురం మైదానంలో గురువారం ఉదయం జిల్లా పోలీసులు యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినజిల్లా ఎస్పీ రోహిత్ రాజ్. జ్యోతి ప్రజలను చేసి క్రీడలను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూజిల్లా పోలీస్ శాఖలో పనిచేసే పోలీస్ అధికారులు మరియు సిబ్బంది నిత్యం తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని అన్నారు.విధుల నిర్వహణలో భాగంగా నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీసు అధికారులు,సిబ్బందికి ఆటవిడుపు, మానసికొల్లాసం కొరకు ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ క్రీడలలో ఆసక్తిగల పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. క్రికెట్,వాలీబాల్, చెస్,క్యారమ్స్, టగ్ ఆఫ్ వార్,కబడ్డీ,షటిల్ బాడ్మింటన్,అథ్లెటిక్స్,5 కిలోమీటర్ల పరుగు పందెం వంటి క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.గెలుపోటములు సహజమని క్రీడాకారులందరూ స్పోర్టింగ్ స్పిరిట్ తో ఆడాలని కోరారు.ఈ యాన్యువల్ స్పోర్ట్స్ మీటిలో భద్రాచలం ఎస్పి విక్రాంత్, కుమార్ సింగ్, భద్రాచలం డి.ఎస్.పి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పీజేటీఏయూ ఇండో క్లైమేట్ సెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య ఒప్పందం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6, క్విక్ టుడే న్యూస్:**

నేలలోని పోషకాల స్థాయిలని గుర్తించే సెన్సార్లు పై కలిసి పని చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ కు చెందిన ఇండో క్లైమేట్ సెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ల మధ్య గురువారం అవగాహన ఒప్పందం కుదిరింది. రాజేంద్రనగర్ లోని పీజేటీఏయూ ఆవరణలోని అగ్రి హబ్ కార్యాలయంలో ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సీహెచ్ విద్యాసాగర్, ఇండో క్లైమేట్ సెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి రామచంద్ర లు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేసి ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకుడు డాక్టర్ ఎం బలరాం, సెంటర్ ఫర్ నేచురల్ రిసోర్సెస్ అండ్ ఎన్విరాన్మెంట్ సంచాలకుడు డాక్టర్ కేపీ వాణి, నేలల ఆరోగ్యం, యాజమాన్యం విభాగాధిపతి డాక్టర్ ఏ మాధవి, తదితరులు పాల్గొన్నారు.



RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

శుక్రవారం, ఫిబ్రవరి 07 2025 quicktodaynews.com 5

# దేవీపట్నం మండలంలో సారా బట్టీలపై దాడులు

## ఎక్సైజ్ సీఐ శ్రీధర్



**దేవీపట్నం పిబ్రవరి 6: క్విక్ టుడే న్యూస్**

దేవీపట్నం మండలంలో సారా బట్టీలపై దాడులు నిర్వహించినట్లు రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్ తెలిపారు. ఎస్ రామన్నపాలెం గ్రామ సమీపంలో సారా బట్టీలు నిర్వహణ జరుగుతుందన్న సమాచారంతో సిబ్బందితో కలిసి దాడులు చేసినట్లు చెప్పారు. డ్రమ్ముల్లో సారా ఊటను నిల్వ చేసి ఉంచారని, సారా తయారీకి సిద్ధంగా ఉన్న బెల్లంఊటను నాశనం చేసినట్లు చెప్పారు. బెల్లం ఊటను పూర్తిగా నేలపాలు చేశామని, డ్రమ్ములను పగలగొట్టినట్లు చెప్పారు. అలాగే ఇక్కడ ఉన్న సారా బట్టీలను నాశనం చేశామని, సుమారు 800 లీటర్ల సారా తయారీ బెల్లం ఊట ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఎవరైనా సారాబట్టీలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# తీన్మార్ మల్లన్న పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన రెడ్డి సేవా సంఘం




**అచ్చంపేట,ఫిబ్రవరి,06, క్విక్ టుడే న్యూస్**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో తీన్మార్ మల్లన్న పై స్థానిక పోలీస్స్టేషన్లో తాలుకా రెడ్డి సేవా సంఘం తరఫున ఫిర్యాదు చేశారు. డీఎస్పీ పల్లె. శ్రీనివాస్, సీఐ రవీందర్ లకు తాలూకా రెడ్డి సేవా సంఘం అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి బృందం, ఫిర్యాదు చేశారు.రెడ్డి సామాజిక వర్గంపై తీన్మార్ మల్లన్న వరంగల్ బిసి సభలో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు చట్టరీత్యా అతనిపై చర్యలు తీసుకోవాలని తక్షణమే రెడ్డి సేవా సమితి వారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని అచ్చంపేట తాలూకా రెడ్డి సంఘ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా రెడ్డి సేవా సమితి ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి బాల్ రెడ్డి వెంకట్ నారాయణ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

**మాడుగులపల్లి, ఫిబ్రవరి - 6 (క్విక్ టుడే న్యూస్)**

కుక్కడం గ్రామ పరిధిలోని చింతలగూడెంకి చెందిన అర్రూరి జానయ్య తండ్రి అయ్యన్న వయసు 40 సంవత్సరాలు అను వ్యక్తి అదే గ్రామానికి చెందిన తన చెల్లెలు ఇంటికి మంగళవారం నాడు ఎల్లమ్మ పండుగకు వెళ్ళారు. తాగిన మైకంలో గొడవ చేస్తుండగా ఇదేం పద్ధతి అని తన భార్య అడిగినందుకు మనస్థాపానికి గురై తన ఇంటికి వెళ్లి బుధవారం ఉదయం 11 గంటల సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకోబోగా వెంటనే అతనిని అతని భార్య, కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అటు నుంచి మెరుగైన వైద్యం కొరకు మిర్యాలగూడ శ్రీ బాలాజీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతు గురువారం ఉదయం 9:40 గంటల సమయంలో మరణించినాడు. అతని భార్య జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు యస్ ఐ కృష్ణయ్య తెలిపారు.







# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

**మాడుగులపల్లి, ఫిబ్రవరి - 06 (క్విక్ టుడే న్యూస్)**

జిల్లా యస్పి శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా మాడుగులపల్లి మండలంలోని యువతకు కబడ్డీ పోటీలను గురువారం నాడు మండల కేంద్రం లోని సెవెంత్ డే అడ్వెంటిస్ట్ హై స్కూల్ గ్రౌండ్ నందు కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమం లో పి.డి రవీందర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, సెవెంత్ డే అడ్వెంటిస్ట్ హై స్కూల్ హెడ్ మాస్టర్ పిట్టర్ సన్ పాల్గొన్నారు. కబడ్డీ పోటీలకి మండలం లోని పలు గ్రామాల నుండి పది కబడ్డీ టీములు హాజరు కావడం జరిగింది. విజేతలకు ప్రథమ బహుమతి రూ. 5000, ద్వితీయ బహుమతి రూ. 2500, తృతీయ బహుమతి రూ. 1500 పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో అందించను న్నారు. ఈ కబడ్డీ పోటీలో ఎంపిక చేసిన అభ్యర్థులను జిల్లా స్థాయిలో పాల్గొంటారని ఎస్సై కృష్ణయ్య తెలిపారు.



# బండి సంజయ్ ని బర్తరఫ్ చేయాలి

## గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ డిమాండ్

**అచ్చంపేట,ఫిబ్రవరి,06, క్విక్ టుడే న్యూస్**

ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్,నుమంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ–అచ్చంపేట అధ్యక్షులు &నల్లమల కవి గాయకులు జక్క గోపాల్ ,యాదన్న లు డిమాండ్ చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో స్థానిక అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీనిర్వహించారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కవి, గాయకులు, ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ర్యాలీని నిర్వహించామని జక్కగోపాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దర్ పదవుల కోసమో, డబ్బు ల కోసమో, అవార్డుల కోసమో తన జీవితాన్ని ఫణంగా పెట్టి పని చేయలేదని..తెలంగాణ కోసం, తాడిత ,పీడిత, పేద ప్రజల కోసం, అణగారిన వర్గాలు, మహిళల కోసం గద్దర్ పోరాడారని గుర్తుచేశారు.శరీరంలో బుల్లెట్లు ఉంచుకొని కూడా ప్రజల కోసం పోట్లాడిన వీరుడు మహా నీయుడు గద్దర్ అనిఅన్నారు. మరో నేతయాదన్న మాట్లాడుతూ మీరు తక్కువ చేసి మాట్లాడినంత మాత్రాన గద్దర్ స్థాయితగ్గదన్నారు. గద్దర్ పై విమర్శలు చేస్తే సూర్యుడి మీద ఉమ్మే యడం లాంటిదేనన్నారు. గద్దర్ ఓ చారిత్రాత్మక చరిత్ర కలిగిన వ్యక్తి యుగ పురుషుడని ఆయన చేసిన సేవలు పోరాటాలను గుర్తు చేసుకొని జ్ఞాపకం చేసుకున్నారు.ప్రజలలో పాటగా ఆయనచిరస్మరణీయుడని ఆయన స్థాయి నిఅవార్డులు నిర్ణయించలేవన్నారు.ఇటువంటి ప్రజా నాయకుడు పేద ప్రజల ప్రజల కోసం నిరంతరంపోరాటం చేసినటువంటి గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ ను వెంటనే కేంద్ర క్యాబినెట్ నుంచి బర్తర ఫ్ చేయాలని అచ్చంపేట గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ తరఫున డిమాండ్, చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ఉద్యమ నాయకులు యాదయ్య మల్లికార్జున్, శ్రీశైలం అనిల్, బాలస్వామి, ఎం ఎం గౌడ్, పాండు, గాజులలక్ష్మీనారాయణ, రాజగోపాల్, గోపాల్, సుధాకర్ , ఆనందు, చెవ్వ పాండు, ప్రసాద్, ముస్లిం మైనార్టీ నాయకులు అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించిన జగన్

## ఇరిగేషన్ డైరీ అవిష్కరణలో మంత్రి నిమ్మల

**విజయవాడ,ఫిబ్రవరి6 (క్విక్ టుడే న్యూస్):**

ఏపీ ఇరిగేషన్ ఎన్జీవోస్ అసోసియేషన్ డైరీను మంత్రులు నిమ్మల రామానాయుడు, సత్య కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత అయిదేళ్ళ పాలనలో ఇరిగేషన్ శాఖతో పాటు అన్ని వ్యవస్థలనూ వైసీపీ భ్రష్టుపట్టించిందని మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో ముఖ్యమంత్రి చేయని విధ్వంసం గత ఐదేళ్లలో జరిగిందన్నారు. డ్రెయిన్స్ , గేట్లు, షట్టర్లు, లాక్స్, రోప్స్ కు గ్రీజు వంటి కనీస మైంటనేన్స్ కూడా చేయలేదన్నారు. గత పాలనలో జరిగిన నష్టాలు పూడ్చడానికి మంత్రులు, ఉద్యోగులు డబుల్ వర్క్ చేయాల్సి వస్తోందని అన్నారు. ఈ క్రమంలోనే 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఒకటి రెండు సంవత్సరాల్లో హంద్రీనీవా, వెలిగొండ, చింతలపూడి, ఉత్తరాంధ్ర సుజల



స్రవంతి వంటి ప్రాధాన్యత ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే శక్తి ఇరిగేషన్ శాఖకే ఉందని పేర్కొన్నారు.

